

ప్రేమలేఖ అందజేయటం ఎలా? ఈ కథ
మైన అబ్బాయి ఉన్నాడు. ఓసారి ప
డా నే మీకు చె

# ఉత్తరం

మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఆంధ్రా యూనివర్శిటీ టవర్ క్లాక్ తంగున మ్రోగింది. గ్రంథాలయం రంగురంగుల చీరలతోను, నీటుగ టాయిలెట్ వచ్చిన విద్యార్థులతోనూ కళకళలాడుతోంది. కొందరు ఆ రోడాడే క్రొత్తగ చేరిన విద్యార్థులు వరండాలో చేరి సన్‌డయల్ (సూర్యుని గమనాన్ని బట్టి కాలాన్ని తెలియజేసేది) వేపు వింతగ చూస్తున్నారు. లోపల హాలులో అమ్మాయిలు కూర్చున్న బెంచీలచుట్టూ రాను రాను జనసాంద్రత పెరుగుతోంది. అప్పటికి లైబ్రరీ కౌంటరు దగ్గరమాత్రం యింకా ఎవ్వరూ చేరలేదు.

అల్లంతదూరాన వసిష్ఠపూరి మహల్ (విద్యార్థినుల విశ్రాంతి భవనం) మెట్లపై

నుండి వస్తున్న విజయలక్ష్మిని చూసి రెండంగలలో కౌంటరు దగ్గరకు చేరాడు సుబ్బారావు. తనవెంట తెచ్చిన పుస్తకాన్ని ఇచ్చేసి హాలులో ఏదో పుస్తకం ముందేసుకుని తిరుగవేస్తున్నాడు. అప్పుడే లైబ్రరీలోకి వచ్చిన విజయలక్ష్మి దృష్టి కౌంటరుదగ్గర బల్లపై వున్న పుస్తకంమీద పడింది. "ఎలిజబెత్ అండ్ ఎస్సెక్స్" అనే పుస్తకం తనకు చాల అవసరమైనదవటంవలన వెంటనే అందుకుంది. త్వరత్వరగా హాలులోనికి నడిచి ఒక బెంచీముందు కూర్చుని తిరుగవేస్తోంది.

"ఒరేయి, పుస్తకం వెనక్కి తిప్పి చదువుతున్నావేమిట్రా" అన్నాడు సుబ్బారావు ప్రక్కన చేరిన భాస్కర్.

"ఛా, వెధవగోల. నేనెలాయేడిస్తే నీకేమిట్రా" అని విసుక్కున్నాడు సుబ్బారావు. చల్లనిగాలి వీస్తున్నాగాని అతని వర్టు తడసిపోతూంది. గుండెలు బిగపట్టుకుని రెండు

బెం
కళ
నీల
వో
ఆ
విప్పి
చద
సా
పగ్గ
ఎ
నీవు
కొని
అవును,
మరొక
దాన్ని
న్నట్లు
మనసు
గలే దాని
కైనా
చూసిన
యంలో
వర్శిటీ
ఉన్నా
పడుటలే
ఒ క
నిన్ను
చూస్తు
వారం

సుబ్బారావు అని ఓ అంద
రిస్తే ఆ సంగతి అవశ్యం
తాడు.

లవతల కూర్చున్న విజయలక్ష్మికేసి
ర్పకుండా చూస్తున్నాడు.
కాత్తుగ పుస్తకంలోనుండి క్రిందపడిన
కాగితాన్ని చేతిలోకితీసుకొని చూటూ
సారి చూసిందివిజయలక్ష్మి. వెంటనే
గితాన్ని పుస్తకం మధ్యలో పెట్టి
ంది.

క్ష్మీ,

క్కసారిగఉలిక్కిపడింది విజయలక్ష్మి.
నా వద్దా అనుకుని చుట్టూరా మరోక
పరికించింది. ఇంతలో ఆపుస్తకంలోని
నమాసి తిరిగి చదవటం మొదలు
ంది.

క్ష్మీ,

వాస్తేను
సోమవారం.

లేను. కావున ఆదివారం సాయంకాలం అయిదుగంటలకు రామకృష్ణామిషన్ దగ్గరకు వస్తావని ఆశిస్తున్నాను. నీ మాట కాదన్నందుకు నన్ను క్షమించాలి.

నీ సుబ్బారావు.

విజయలక్ష్మి దిగ్భ్రమ చెందింది "ఎవరీ లక్ష్మి? ఎవరీసుబ్బారావు? ఈ ప్రేమ వ్యవహారం ఎప్పట్నుండీ సాగుతోంది?" అనుకుంది విజయలక్ష్మి. వెంటనే అక్కడినుంచి లేచి కౌంటరుదగ్గర ఆ పుస్తకం తన పేరున తీసికొని విశ్రాంతిభవనం వేపు బయల్దేరింది. ఇదంతా అయిదునిముషాల్లో జరిగిపోయింది.

సుబ్బారావు ఆమె ఉత్తరం చదువటం మొదలిడిన దగ్గర్నుంచి ఆమె ముహంలో జరుగుతూన్న రంగుల మార్పును, ఆశ్చర్యమూ కోపమూ, ఈర్ష్యలతో మిళితమైన ఆమె ముఖ చిహ్నాలను వింతగా గమనిస్తున్నాడు. ఆమె బయల్దేరగానే వెంట తను కూడా బయల్దేరాడు హడావుడిగా.

"ఏమిట్రా వీడివాలకం ఈరోజిలావుంది?" అని ఆశ్చర్యపోతున్నాడు సుబ్బారావు

# పి.వి.ఎస్.రావు

వ్రాసిన ఉత్తరమందినది. మనంకలసి
లా రోజులయినదన్నావు గదూ?
నేనుకూడా చాలావిచారిస్తున్నాను.
విషయం. దానిలో నీవు వ్రాసిన
స్తే నీకు నాపై విశ్వాసంపోతు
లుస్తోంది. లేకపోతే, నేను నిన్ను
రిగా ప్రేమించటంలేదని వ్రాయ
వేనా? అలా నీవు నీ హృదయానికి
మాధానం చెప్పుకోగలవా? నిన్ను
మొదటిచూపునుండి నా హృద
నీయూ నాట్యంచేస్తోంది. యూని
నిన్ను రోజూ చూస్తూ నే
. కాని నిన్ను కలసికొనుటకు వీలు
ను. నీ ప్రతికదలికా నా మనస్సులో
క్క రాగాన్నాలాపిస్తూంటుంది.
సికొనుటకై నేను కూడ ఎదురు
న్నాను. కాని నీవు వ్రాసినట్లు శని
స్సుషోకి సరస్వతీహాలులో కలసికొన

స్నేహితుడూ, క్లాస్ మేట్ అయినభాస్కర్.

"ఏమండీ" విజయలక్ష్మి తన్ను కాదనుకొని వెళ్ళిపోతూంది.

"ఏమండోయ్, మిస్ మల్లేశ్వరి" అని బిగ్గరగా కేక వేశాడు సుబ్బారావు.

విజయలక్ష్మి ఆగిపోయింది. "ఏమి గోల" అని మనస్సులో అనుకుని, వెనక్కి తిరిగి విసుగ్గా చూసింది తనవైపు వస్తూన్న సుబ్బారావు ముహంలోకి.

"మిస్ మల్లేశ్వరి నండి. మీతో కొద్ది గా పనుంది" అన్నాడు. చుట్టుప్రక్కల ఎవరైనా వున్నారేమోనని చూస్తూ "నాతోనా" అని ఆశ్చర్యం ప్రకటించింది.

"ఔను, మీతోనే" అంటూ దగ్గరకు వచ్చాడు సుబ్బారావు.

"నేనిప్పుడే కౌంటరుతో మాట్లాడి వస్తున్నాను. 'ఎలిజబెత్ అండ్ ఎసెక్స్' మీరు తీసుకున్నారని చెప్పాడు." అని కంగారు



కంగారుగా మాట్లాడుతున్నాడు.

"ఔను. మీ పేరేమిటి?"

"సుబ్బారావు. హఠాత్తుగా గుర్తొచ్చి లాబొరేటరీనుండి పరుగెత్తుకొచ్చాను. ఇంకా నయం. మీరు దాన్ని ప్రిన్సిపాల్ గారికి ఇచ్చేశారేమోననుకున్నాను" అని అవకతవకగా చెప్పి ఇకిలించాడు

"ప్రిన్సిపల్ గారికిచ్చే దేమిటండీ?" అని, "ఓహో, అదా సంగతి" నవ్వింది విజయలక్ష్మి.

"మీరు, చదివారా దాన్ని?" అన్నాడు తలవంచుకుని మొహం తుడుచుకుంటూ.

"క్షమించండి. చదివాను" అంది విజయలక్ష్మి.

ఈమెకు నాపై ఎలాంటి అభిప్రాయం యేర్పడిందో అని ఆలోచిస్తున్న వానివలె పోజు పెట్టాడు సుబ్బారావు.

అప్పటికి ఆనర్సులో తన స్నేహితురాలొక లక్ష్మి వుందని గుర్తొచ్చింది విజయలక్ష్మికి. "మీ లక్ష్మికి నే నందజేస్తాలెండి. ఆమె నా స్నేహితురాలే" అంది నవ్వుతూ.

ఇప్పటికి త్రోవలోకి వచ్చిందని లోపలలోపల నవ్వుకున్నాడు సుబ్బారావు. పైకి మాత్రం "మీరు పొరపడ్తున్నారండీ. నేనే విధమైన దురభిప్రాయంతోనూ ఆ ఉత్తరం వ్రాయలేదు. నాకు లక్ష్మి అనే అమ్మాయి ఎవరూ తెలియదు. ఇదంతా నేను వ్రాస్తున్న కథలోని భాగం. ప్రొద్దున అది వ్రాసేటప్పటికి కాలేజి టైమయింది. అందువలన అక్కడ ఆపేయాల్సొచ్చింది." అన్నాడు.

"పచ్చి అబద్ధం ఇదంతా నాటకం" అని మనసులో అనుకుని, పైకి మాత్రం "క్షమించండి, పొరపడ్డాను" అని ఆ ఉత్తరం యిచ్చేసింది విజయలక్ష్మి.

"థాంక్స్ మళ్ళీ ఎప్పుడన్నా కలుద్దాం" అని లాబొరేటరీ వేపు వెళ్ళిపోయాడు సుబ్బారావు.

అనేకమైన ఆలోచనలతో షష్టిపూర్తి మహాల్ కు వచ్చిపడింది విజయలక్ష్మి. తన క్లాస్‌మేట్సుతో శిరోభారంగా వుందని చెప్పి హాస్టలుకు వెళ్ళిపోయింది.

రూమ్‌లోనికి రాగానే మంచం మీదపడి కళ్ళు మూసుకుంది. ఆలోచనలన్నీ సుబ్బారావు చుట్టూ గిర్రున తిరుగుతున్నాయి. ఆమె కళ్ళ ముందు సుబ్బారావు తారట్లాడసాగాడు. కోలైనా గాని కొంచెం వెడల్పాంటి మొహం. తిన్నని నాశిక. ఎప్పుడూ హాస్యమాడుతున్నట్లుండే నోరు. గంభీరమైన కళ్ళు. ఎంతసేపైనా కళ్ళలోనికి చూడాలనిపిస్తుంది. ఉగాడరంగు ఫాంటుమీద తెల్లటి షర్టు. జుట్టు పైకి దువ్వాడు. అచ్చం దేవానంద్‌లా వుంటాడనుకుంది విజయలక్ష్మి. లక్ష్మి ప్రేమించటంలో ఆశ్చర్యమేమీ లేదు, చాలా అందంగా వుంటాడనుకుంది.

ఉన్నట్లుండి "ఛా! యేమిటి, ఈ పాడు ఆలోచనలు" అనుకుని వొక్కసారి కళ్ళు తెరచుకుంది. వెంటనే మంచంమీదనుండి లేచి అద్దంలో తనను తాను చూసుకుని నవ్వుకుంది విజయలక్ష్మి.

తిరిగి మంచంపై వాలింది. అతను చెప్పింది నిజమే నేమోననుకుంది. కాని మళ్ళీ నమ్మలేక పోయింది. కథ రాసేవాడైతే ఆ ఉత్తరం దగ్గరే మొదలుపెట్టి అక్కడే ఆపేస్తాడా అనుకుంది. ఆలోచించినకొద్దీ అనుమానం ధృవపడ్తోందే కాని పీసమంతైనా తగ్గటలేదు.

అంతలో విజయలక్ష్మి క్లాస్‌మేట్సంతా వచ్చేశారు. విజయలక్ష్మిని కూడా సినిమాకు బలవంతాన లాక్కునిపోయారు.

* * *

మర్నాడు గురువారం. రెండవ సంవత్సరము ఇంగ్లీషు ఆనర్సు వాళ్ళకు ఉదయాన క్లాసుల్లేవు. అందువలన విజయలక్ష్మి రెండు రూములవతలవున్న లక్ష్మి రూముకు బయల్దేరింది. అప్పుడే లక్ష్మి స్నానానికి బయల్దేరింది. వెళ్తున్నదల్లా ఆగి విజయలక్ష్మిని రూములోనికాహ్వానించి, ఆమె ముందొక వారపత్రిక పడవేసి స్నానానికి వెళ్ళింది.

విజయలక్ష్మి వారపత్రిక తిరగవేస్తోందన్నమాటేగాని మనస్సంతా వికలమైపోయింది. తనను లక్ష్మిని మనస్సులో కంపేరు చేసుకోసాగింది.

లక్ష్మి భాగ్యవంతులింట్లో పుట్టింది. సుందరి కాదని ఎవ్వరూ అనలేరు. ఆమెలో అందంకన్న ఆకర్షణ ఎక్కువ. గుండ్రని మొహం అందమైన శరీరచ్ఛాయ. వీటన్నిటికంటె ముఖ్యమైనది ఆమె వస్త్రధారణలోని ప్రత్యేకత. ఎప్పుడూ పల్చని షిఫాన్ చీరలతోను, మోచేతులనుకూడ దాటిన బిగువైన క్రేప్ సిల్కు జాకెట్లతోను ఉంటుంది. ఇహ నడకలో ఎప్పుడూ హిందీ సినిమాతారల ననుకరిస్తూంటుంది.

విజయలక్ష్మి చాలా అందమైనదని చెప్పవచ్చు. బాహ్యాకర్షణ అంతగా లేకపోయినాగాని సహజసౌందర్యం ఉట్టిపడుతూంటుంది. శరీరచ్ఛాయ తెల్లని తెలుపు. మెఱపుతీగవంటి శరీరం కోలమొహం. పద్మాల్లాంటికళ్లు. చిన్ననోరు. నవ్వినప్పుడల్లా మెఱపు మెరసినట్లు చేసేదంతాలు. విజయలక్ష్మి తండ్రికూడ తిని తిరగటానికి బాగా వున్నవాడే.

సుబ్బారావు లక్ష్మిని ప్రేమించాడా! ఏం ఎందుకు ప్రేమించకూడదు. అతను లక్ష్మిని ప్రేమిస్తే తనకేం. తనుకూడా అతన్ని ప్రేమిస్తోందా? కాదు.

అవును. కాదు. అవును. "ఛీ ఎందుకే అనవసరపు ఆలోచనలు. లక్ష్మిని అడిగితే తేలిపోతుందికదా. ఏమో యిప్పటిదాకా చెప్పనిది, యిప్పుడు మాత్రం చెబుతుందా. పోనీ, ఆదివారం తను లక్ష్మికంటె ముందు అక్కడకు వెళ్తే? ఛ లక్ష్మి చూస్తే? చూస్తే యేం. దానికున్న హక్కు నాకు మాత్రంలేదా? వెళ్తాను. ఏమయినా సరే వెళ్తాను. ఇలా సాగిపోతున్నాయి విజయలక్ష్మి ఆలోచనలు.

ఇంతలో లక్ష్మి స్నానంచేసి వచ్చింది. అద్దంముందు కూర్చుని తల దువ్వుకుంటూంది.

"సుబ్బారావు తెలుసా నీకు?"

"ఏ సుబ్బారావు" అంది లక్ష్మి అద్దంలోకి చూస్తూనే.

"నీ ప్రియుడు. నీ వ్యవహారమంతా నాకు తెలిసిందిలే. ఏమీ తెలియనిదానిలా మాట్లాడుతున్నావే!" విజయలక్ష్మి ఎటో చూస్తూ వెకిలిగా నవ్వింది.

"ఛా, పోవే. తెలిస్తే తెలిసిందిలే" అని నవ్వుకుంది లక్ష్మి.

ఇంక ఆ విషయాన్ని గూర్చి మాట్లాడితే బాగుండదని వూరుకుంది విజయలక్ష్మి. తరువాత ఇద్దరూ కొద్దిసేపు ఏవో విషయాలు మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

* * "

సాయంకాలం నాలుగున్నర గంటలవుతూంది. సముద్రంమీదనుండి గాలి హోరుగున కొడ్తూంది. రామకృష్ణా మిషన్‌లో యింకా ప్రార్థనలు మొదలు పెట్టలేదు. ఆరోజు ఆది

## ఆ పొన్న నీడలో....

### చెరువు ఆంజనేయశాస్త్రి

ఏటి పైయేడు నాకొత్తుండదీ కొత్త
గూటికే పయనమై
పొమ్మంటదీ...
సిన్నప్పటాలల్లైలేను మామా—
నేను
కన్నైపోయాను!... ... ...
కలువపూవై నాను
ఆనాటివలె నీకు, ఆపొన్న
నీడలో
సిరితిండికే ముద్దలివ్వనోయీ
బంతిపూవుకు బదులు పలుక
నోయీ...
ఎన్నెల్లో నీ కతలు—యిన
నీయదు—సిగ్గు
కన్నెత్తి నీవంక గననీయదు...
పరులతో నీకేమి పనియంటదీ—
వయసు—
తాళిగట్టిననాడె తగునంటదీ...

కారమవటంచేత జనమంతా అక్కడే గుమి గూడి రణగొణధ్వని చేస్తున్నారు. కొందరు అక్కడున్న మసాలాదుకాణందగ్గర చేరి గోల చేస్తున్నారు. టౌనులోనుండివచ్చినదంపతులు అచ్చటచ్చట యిసుకలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. పాలకోసం తల్లిదగ్గరకు ప్రాకుతున్న పసివానివలె ఆకాశమీద సూర్యుడు పశ్చిమ దిశకు జరా జరా జారిపోతున్నాడు. రామకృష్ణామిషన్ ముందు బీచి రోడ్డుకు ప్రక్కగానున్న గట్టుమీద కూర్చుని వీటన్నిటినీ ఉత్సాహంగా చూస్తున్నాడు సుబ్బారావు.

"హల్లో, సుబ్బారావుగారూ" అంది అప్పుడే అక్కడకు చేరిన విజయలక్ష్మి.

"హల్లో, మీరా" అన్నాడు ఉలిక్కిపడి వెనక్కి తిరిగిన సుబ్బారావు.

"ఏం నేను రాకూడదా" మొహంముడుచుకుంది విజయలక్ష్మి.

"మీరు రాకూడదని కాదు నా వుద్దేశ్యం. కాని మీరిక్కడ తారసిల్లుతారని అనుకోలేదు. అంతే" అని ఆమెవైపు చూసిన సుబ్బారావు అలాగే చూస్తూ ఉండిపోయాడొక నిముషం.

"ఏమిటలా చూస్తున్నారు, పెద్దపులిని చూస్తున్నట్లు" కంటిచివర్ల నుండి వోక్కసారతనివేపుచూసి తల దించేసుకుంది విజయలక్ష్మి.

"అది కాదండీ. మీరు ఆకుపచ్చరంగు సిల్కుచీర, తెల్లటి క్రేప్ సిల్కుజాకెట్టుతో ఎలా వున్నారనుకున్నారు. అబ్బ. ఆ జయంతునికైనా మిమ్మల్ని ఉన్నపళాన మింగేయాలనిపిస్తుంది!" నెమ్మదిగా దృష్టి మరల్చుకుంటూ అన్నాడు సుబ్బారావు.

"మగవాళ్ళు స్త్రీలను తేలిగ్గా వోడించేస్తారు మాటలతో" అనుకుంది మనస్సులో. పైకిమాత్రం "మీరుమాత్రం అంతపని చేయకండి" అని భయం నటిస్తూ అతనివేపోక్కసారి చూసి సిగ్గుతో తల వాల్చేసుకుంది విజయలక్ష్మి. ఆమె మొహం అస్తమిస్తున్న సూర్యునిరంగులో కలసిపోయింది.

కొద్దిసేపట్లో తేరుకుని "నేను వచ్చేటప్పటికి మీరు ఎవరికోసమో ఎదురు చూస్తున్నారు" అంది తల వేరొకవేపు తిప్పుకుంటూ.

"లక్ష్మికోసం"

"ఎవరా లక్ష్మి" ఆతృతతో అడిగింది విజయలక్ష్మి.

"మీ కే" చిలిపిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు సుబ్బారావు.

మళ్ళీ వోడిపోవటమామెవంతే అయింది. "కొంచెం మాట్లాడుతే చాలు, మగవాళ్ళు ఎంతి చనువు తీసుకుంటారు!" అనుకుని మనస్సులో ఆశ్చర్యపోయింది విజయలక్ష్మి. పైకిమాత్రం మౌనంగా వూరుకుంది. అతను కూడ ఆమె మాటలకోసం ఎదురు చూస్తున్నానివలే మాట్లాడకుండా కూర్చున్నాడు. నిముషాలు గడిచిపోతున్నాయి. వచ్చిన దగ్గర్నుండి ఆమె నుంచునే సాగిస్తోంది సంభాషణంతా.

ఇక మౌనం భరించలేక "ఎంతసేపని అలా నుంచుంటారు. అలా పోయి యిసుకలో కూర్చుందాం రండి" అన్నాడు సుబ్బారావు లేచి నుంచుంటూ.

ఆమె అతన్ని అనుసరించింది. ఇద్దరూ నడుస్తూ కొంతదూరంపోయి యిసుకలో కూర్చున్నారు. త్రోవలోకూడా ఎవరూ మాట్లాడలేదు.

"ఏమండీ!"

"ఆ"

"బోటనీ ఆనర్సులో వున్న లక్ష్మి తెలుసా మీకు?"

"ఏ లక్ష్మి" అన్నాడు సుబ్బారావు పరాకుగ.

"ఇంకా యే లక్ష్మివుంది. మొన్న బుధవారం మీరు ఎవరికైతే ఉత్తరం వ్రాసారో ఆ లక్ష్మి. ఇంకా నంగనాచిలాగ మాట్లాడుతున్నారే, యిందాక ఆ లక్ష్మి తనే స్వయంగ చెప్పిందిలెండి మీ ప్రేమాయణమంతా! ఇప్పుడు మీ మొహమే చెప్తోంది" అంది మూతి ముడుచుకుంటూ.

ఇప్పటికిగాని యీ లోకంలోకి రాలేదు సుబ్బారావు. ఇప్పుడామె చెప్పిందంతా అర్థమైంది. ఆమె ముఖకవళికల్ని చూసి "ఇంకా యేం చెప్పిందో చెప్పండి" అన్నాడు విరగబడినవ్వుతూ.

విజయలక్ష్మి చిన్నబుచ్చుకుని "నవ్వండి. ఇంకా నవ్వండి. మీకు నవ్వులాటగానే ఉంటుంది. అదంతా నిజమే నన్నమాట. ఛే ఛే మోసపోయాను" అంటూండగానే ఆమెకంఠం బొంగురుబోయింది. తల క్రిందకు దించేసుకుని గుటకలు మింగుతోంది. ఆమె కనులలో నీరు సుళ్ళు తిరిగింది.

"క్షమించండి. మీరు పొరపడుతున్నారు! లక్ష్మి ఎవరనుకున్నారు. నాకు దూరపు బంధువు. వరుసకు చెల్లెలవుతుంది. మీరింకా ఆ ఉత్తరం కథ కానిదని నమ్మటం లేదన్నమాట" అన్నాడు నొచ్చుకుంటూ.

విజయలక్ష్మి తల పైకెత్తి "నిజంగానే?" అని సంతోషంతో అతనికళ్ళలోకి చూసింది. ఆమె చెక్కిళ్ళమీదుగ రెండు కన్నీటి బిందువులు జారిపడినై.

"ఛ ఛ. మీరు యేడుస్తున్నారెందుకు. ఇలా అవుతుందనుకుంటె నేనలా ప్రవర్తించేవాణ్ణే కాదు." అని గభాల్న కన్నీటిని తన చేతితో తుడిచేశాడు.

విజయలక్ష్మి ఉలిక్కిపడి వెనక్కు తగ్గింది. "నేను బయటపడి పోయాను. అతనికి చనువు యేర్పడేటట్లు చేశాను" అని గొణుక్కుంది. కాని అవి పెదాలు దాటలేకపోయినై. అయిదు నిముషాలు, పది నిముషాలవుతున్నాయి. కాని ఎవ్వరూ మాట్లాడటం లేదు.


విజయలక్ష్మి హఠాత్తుగ లేచి "వెళ్దాం పదండి. చీకటిపడింది" అంది యిసుక దులుపుకుంటూ.

"ఊహూ, అలా కాదు. మీరు క్షమించావంటేగాని కదల్టానికి వీల్లేదు" అన్నాడు, తలవంచుకుని.

"అదేమిటండీ, మీరేం చేశారు. నేనే పొరబడ్డాను. మీరే నన్ను క్షమించాలి."

"అది లాభంలేదు, కూర్చోండి. మీరలా అంటే వెళ్ళటానికి వీల్లేదు" అని గభాల్న ఆమె చెయ్యిపట్టుకు లాగాడు. ఆమె దానికి సిద్ధంగా లేకపోవుటవలన యిసుకలో అతనికి దగ్గరగా పడిపోయింది. సుబ్బారావు తను చేసినపనికి సిగ్గుపడ్డాడు. కొద్దిసేపు యిద్దరూ మాట్లాడలేకపోయారు.

సుబ్బారావు యిసుక దులుపుకుంటూ లేచి



చిత్రకారుడు: ఆర్. సత్యనారాయణ (కడప)




మీ యిష్టంవచ్చినది తినండి
హ్యాలెట్స్
మిక్శ్చర్
భోజనానంతరం కలిగే కడుపు
నొప్పిని పూర్తిగా పోగొడుతుంది
వి. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
86/A. నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3



JWT CJH 1128



పెప్స్
లోక ప్రసిద్ధమైన
గొంతు
మరియు
గుండె
జబ్బలతో
రొమ్ము పడిశెము
త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె జబ్బలైన పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే చర్యను జరుపునట్టి... అందరికి మనకర అనిరులను ఆస్వాదించండి.



పెప్స్
గొంతు మరియు
గుండె జబ్బలు
మందుల వ్యాపారు
లందరి వద్దనూ
దొరకును
ఇ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
8౧, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు-1


# ఉత్తరం

నల్పుని "సరే వెళ్దాం పదండి" అన్నాడు.

"పదండి"

అప్పటికే రోడ్డుమీద జనసంచారం తగ్గిపోయింది. ఇద్దరూ నిశ్శబ్దంగా రోడ్డు చేరుకున్నారు. కొద్దిసేపు రోడ్డుమీద ఒకళ్ళనొకళ్ళు చూసుకుంటూ నిల్చుండి పోయారిద్దరూ.

"గుడ్ నైట్" అంది విజయలక్ష్మి హఠాత్తుగా.

"గుడ్ నైట్!" అప్పుడే అక్కడకు చేరినబస్సు దగ్గరకు పరుగెత్తుతూ అన్నాడు సుబ్బారావు.

* * *

ఆరోజు భాస్కరు, సుబ్బారావు సినిమాకనే వచ్చారుగాని బజార్లో పనుండటంచేత ఆలస్యంగా చేరుకున్నారు. హడావుడిగా దగ్గరకు వెళ్ళారు. రెండు టిక్కట్లు తీసుకొని మెట్లమీదకు పరుగెత్తారు. అప్పటికింకా పిక్చరు మొదలుపెట్టలేదు.

"అతనేనే" అని కమలతో చెప్పినవ్వింది విజయలక్ష్మి. అప్పుడే సీట్లోకూర్చోబోతున్న సుబ్బారావు "ఎక్కడ్నుంచిరా భాస్కర ఈ ఫ్లాష్!" అని వెనక్కు తిరిగి "ఓహో మీరా" అన్నాడు విజయలక్ష్మిని చూసి.

అదే సమయంలో వెనక్కు తిరిగిన భాస్కర్ "అక్కాయ్ నువ్వా" అన్నాడు కమలను చూసి.

సుబ్బారావు, విజయలక్ష్మి ఆశ్చర్యంగా చూశారు భాస్కర్‌ను, కమలను.

"అవునేవిజయా. ఇతనే మా బాబాయిగారబ్బాయి భాస్కర్" అంది కమలనవ్వుతూ.

"ఈమేనండి మారూమ్‌మేటు కమల" అని పరిచయం చేసింది విజయలక్ష్మి సుబ్బారావు మొహంలోకి చూస్తూ.

భాస్కర్, సుబ్బారావుల సీట్లవెనకాలే ఆడవాళ్ళిద్దరిసీట్లూను. సినిమా మొదలైంది. సుబ్బారావు తలవెనక్కుతిప్పి విజయలక్ష్మి వంక చూస్తున్నాడు. వారిద్దకళ్ళూ చీకట్లోకూడ ఏదో అర్థంకానిభాషలో మాట్లాడుకుంటున్నాయి.

"ఒరేయి సుబ్బారావు సినిమాచూస్తున్నావట్రా" అన్నాడు భాస్కర్.

"ఊఁ" అన్నాడు సుబ్బారావు తల తిప్పకుండానే.

"మరిందాకట్నుంచీ వెనక్కు తిరిగేవున్నావ్."

"ఊఁ"

"ఊఁ, ఏమిట్రా నీమొహం" అన్నాడు భాస్కర్ విసుక్కుంటూ.

"ఊఁ"

చుటుపక్కల వున్నవారంతా పక్కుమన్నారు. విజయలక్ష్మి తలవంచుకుని ముసిముసినవ్వులు నవ్వుకుంటూంది. వెంటనే తనపరిస్థితి నర్థంచేసుకున్న సుబ్బారావు సినిమా చూడటంలో నిమగ్నుడయ్యాడు.

సినిమా అయిపోయింది. సినిమా హాల్ ఆవరణంతా రణగొణధ్వనితో నిండిపోయింది. రిక్షావాళ్ల కేకలు మారుమ్రోగుతున్నాయి.

నలుగురూ బయటకొచ్చి ఆవరణలో నుంచున్నారు. భాస్కర్ రిక్షా తీసుకొస్తానని వెళ్లాడు. సుబ్బారావుకమలతో ఏవో కబుర్లు చెప్తూ, అప్పుడప్పుడూ విజయలక్ష్మివంక చూస్తున్నాడు. కొద్దిసేపాగి భాస్కర్ ఇంకా రాలేదేమోఅని అతను వెళ్లినవైపెళ్ళాడు.

"నీ భాస్కర్నా శనివారం సాయంత్రం హాస్టలుకు రమ్మనవే కమలా" తనమొహం కనపడకుండా ఎటో చూస్తూ అంది విజయలక్ష్మి.

"భాస్కరొక్కడ్నేనా" అంది కమల నవ్వుతూ.

"ఛా, పోవే. నీ పరిహాసానికి వేళాపాళా లేదు." కోపాన్ని నటించించి విజయలక్ష్మి.

అప్పటికే మగవాళ్ళిద్దరూ రిక్షాతో అక్కడకు చేరారు.

వాళ్లనుచూసి విజయలక్ష్మి రిక్షాలో ఎక్కేసింది.

"సుబ్బారావుగారూ, శనివారం సాయంకాలం భాస్కర్‌తో మీరుకూడా మా హాస్టలుకు రండి" అంది కమల రిక్షా నెక్కుతూ.

"ఎందుకూ" అన్నాడు సుబ్బారావు విజయలక్ష్మిని చూస్తూ.

"విజయాదేవిగార్నడగండి."

"సరేవస్తాలెండి" సుబ్బారావు నవ్వుతూ అన్నాడు.

"ఏరా, ఎప్పట్నుండి సాగుతోంది ఈ వ్యవహారం? ఆరోజు లైబ్రరీనుండి వెంబడించావు అప్పట్నుండేనా? ఏమ్మందు పెట్టావురా ఆ అమ్మాయికి నీవల్లో పడింది." భాస్కర్ త్రోవలో అడిగాడు.

సుబ్బారావు ఆ ప్రశ్నకు సమాధానమివ్వకుండానే "బస్సువస్తోంది త్వరగా నడవరా" అన్నాడు.

* * *

శనివారం సాయంకాలం నాలుగున్నర గంటలవుతోంది. భాస్కర్ సుబ్బారావులు చేరుకునేటప్పటికి హాస్టలంతా గోలగోలగా వుంది. కొందరు విద్యార్థినులు అప్పుడే యూనివర్శిటీనుండి వస్తున్నారు. నీటుగ అప్పటికే విజిటర్సురూములో చాలామంది విద్యార్థులు చేరారు. కొందరు విద్యార్థినులు వారితో మాట్లాడుతూ కూర్చున్నారు.

భాస్కర్, సుబ్బారావులు విజయలక్ష్మికి కబురుపంపారు. అప్పటికే వీళ్ళకోసం ఎదురుచూస్తున్నారేమో వాళ్లు వెంటనే వచ్చారు.

"గుడ్ ఈవెనింగ్ సుబ్బారావుగారూ" గదిలోకి వస్తూనే అంది కమల.

"హల్లో వెరీ గుడ్ ఈవెనింగ్"

"ఇక్కడ చాలా గోలగా వుంది. అలా

బీచ్‌కి పోదాంరండి." అన్నాడు భాస్కర్. నలుగురూ నెమ్మదిగా బీచ్ వైపు నడిచారు. త్రోవలో భాస్కరొక్కడే అప్పుడప్పుడు మాట్లాడుతున్నాడు. మిగిలిన ముగ్గురూ ఎవరి ఆలోచనల్లో వాళ్లుండిపోయారు. నలుగురూ బీచ్ రోడ్డు చేరుకున్నారు. ఆరోజు బీచ్‌లో అక్కడక్కడ ఒకళ్ళిద్దరు తప్ప పెద్ద జన సంచారమేమీ లేదు. వాతావరణం చాలా హాయిగావుంది. ఆకాశంలో మేఘాలు గుంపులు గుంపులుగా జేరినాయి. సముద్రం మీదినుండి చల్లటిగాలి వీస్తూంది.

"అలా పాంబీచ్ వరకు నడుద్దామా?" అంది కమల. విజయలక్ష్మి సుబ్బారావు అక్కడే కొద్దిసేపు కూర్చుంటామన్నారు. అందుచేత కమల పాంబీచ్ వైపు నడిచింది. భాస్కరామె ననుసరించాడు.

"విజయలక్ష్మిగారూ" నెమ్మదిగ పిలిచాడు సుబ్బారావు.

"ఊఁ"

"అలాపోయి బీచ్‌లో కూర్చుందాంరండి" అన్నాడు సుబ్బారావు దారితీస్తూ.

"పదండి. కాని వొకషరతు. ఇకమీదట మీరు నన్ను పేరుపెట్టి పిలవండి. మీకంటె నేను చిన్నదాన్ని. మీరునన్ను అండీ, గిండీ అని పిలవకూడదు" అంది అతన్ననుసరిస్తూ.

"సర్లెండి"

"అరె. మళ్లీ అలాగే పిలుస్తున్నారు. మీరలా పిలుస్తూంటే నాకు చాల చిన్నతన మేస్తుంది" నవ్వుతూ అంది విజయలక్ష్మి. అతను కూడ ఆమెతో శ్రుతి కలిపాడు.

కొంచెం శుభ్రమైనచోటు చూసి ఒకరి ప్రక్కనొకరు కూర్చున్నారు. సుబ్బారావు సముద్రం వేపుచూస్తూ యేదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. ఆమె తలవంచుకుని ఇసుకలో యేవోపిచ్చిగీతలు గీస్తోంది. ఇద్దర్నీ ఒకటే సమస్య పీడిస్తోంది. ఇద్దరూ తమ మనస్సుల్లో వున్న భావాలను ఎలా బహిర్గతం చేయడమా అని బాధపడుతున్నారు.

"విజయా" సుబ్బారావు మృదువుగ పిలిచాడు. ఆమెవైపుకు చూపులను మళ్లిస్తూ.

"ఊఁ"అంది విజయలక్ష్మి తలెత్తకుండానే.

"సంక్రాంతి సెలవులు దగ్గర కొస్తున్నాయి."

"అవును"

"మీవూరు వెళ్తావా"

"ఆఁ"

"ఛ! ఏమిటా సమాధానాలు. ఆ, ఊఁ అని. నీకు అంతకంటె మాటాడటంరాదా? లేక మాట్లాడట మిష్టంలేదా నీకు? ఇష్టంలేనిదాని వింతదూరమెందుకు పిలిపించావు?" అన్నాడు సుబ్బారావు విసుగు ధ్వనించేస్వరంతో.

"ఏమిటండీ ఆమాటలు. మీరంటే నాకు యిష్టంలేదన్నానా నేను. ఇష్టం లేకపోతే నేనిక్కడ మీతో వంటరిగా కూర్చొనేదాన్నా" అంది విజయలక్ష్మి గద్గద కంఠంతో.

"ఛా, అదేమిటి విజయా. నీకు కొంచెం రోషం తెప్పించి మాట్లాడిద్దామనుకున్నాను. అంతే" అని ఆమె మొహంలోకి చూడ్డానికి ప్రయత్నించేడు.

ఇప్పటివరకు తలవంచుకునే సంభాషణ సాగించింది విజయలక్ష్మి.

"ఇందాకట్నుంచీ ఆయనే మాట్లాడుతున్నాడు. ఇంతవరకు నేను సరిగ్గా మాట్లాడనేలేదు. ఇంకా మాట్లాడకపోతే ఆయనేమనుకుంటాడు" అని మనస్సులో అనుకుని తలపైకెత్తి "మీరు విజయా అని పిలుస్తూంటే నా శరీరంలోని ప్రతిరక్తబిందువూ పరవళ్ళు తొక్కుతోందండీ" అని అతనికళ్ళలో కొకసారి చూసి తల దించేసుకుంది విజయలక్ష్మి.

సుబ్బారావు నవ్వుతూ చూపులు కలపటానికి ప్రయత్నించేడు. ఇద్దరికీ చాలాచనువు ఏర్పడినట్టే ననిపించింది.

"సెలవుల కెప్పుడు వెళ్తావు విజయా?"

"వచ్చే శనివారం."

"వెళ్లేటప్పుడు అడ్రసిస్తావా?"

"ఎందుకూ?" సాగదీస్తూ అంది విజయలక్ష్మి తలెత్తకుండానే.

"ఎందుకేమిటి ఉత్తరాలు వ్రాయనా" ఆమె చేతిని చనవుగా తన చేతిలోకి తీసుకున్నాడు సుబ్బారావు.

"ఉత్తరాలు వ్రాయతగిన విషయాలేమున్నాయి మనకు" అతని మొహంలోకి చూసి చిలిపిగా నవ్వింది విజయలక్ష్మి.

"సరేగాని, నన్నెందుకు పిలిపించావు" ఆమె చెయ్యి కొద్దిగ నొక్కుతూ అడిగాడు.

"నేను చెప్తే ఏముంది గొప్ప, మీరే చెప్పుకోండి చూద్దాం."

"ఏమిటబ్బా అది. నాకు తెలియదే" అన్నాడు ఆలోచిస్తున్నట్లు నటిస్తూ.

కొద్దిసేపు చెప్పనా వద్దా అని ఆలోచించింది. చివరకు ఎలాగైతేనేం క్రిందకు చూస్తూ "మీ... మీ... హృ... దయంలో"–

సుబ్బారావు ఆమె చెయ్యి వదిలేసి, తన రెండు చేతులతోను ఆమె మొహాన్ని బలవంతాన తనవైపు తిప్పుకొని యేమిటన్నట్లు చూసాడు ఆమె కళ్ళలోకి.

నా... కు... కొద్ది చోటివ్వగలరా" అని నక్కుతూ నక్కుతూ పూర్తిచేసి తల వదిలించుకుంది విజయలక్ష్మి.

సుబ్బారావు మౌనంగా అవతలివేపు తిరిగి కూర్చున్నాడు.

"ఏమండీ" అంది విజయలక్ష్మి కొద్దిగ తల పైకెత్తి.

ఈసారి తనలో తాను నవ్వుకుని వూరుకున్నాడు సుబ్బారావు.

"మాట్లాడరేమిటండీ" కొద్దిగ కఠిన స్వరంతో అని, మళ్ళీ వెంటనే "ఇంతకు ముందు నేనుమాట్లాడలేదని,ఎందుకు పిలిపించావనడిగారు. ఇంతదూరం వచ్చింది మీరు మాట్లాడకుండా కూర్చోడానికేనా? అలా అయితే మీరు ఇంతదూరం రావటమెందుకు? లేక ఇష్టంలేదా? అది చెప్పటానికి యింత ఆలస్యం దేనికి? అందుకనే మగవాళ్ళను నమ్మవద్దాన్నారు" అని తన మనస్సులోని ఉక్రోషమంతా వెళ్ళగక్కిందివిజయలక్ష్మి కోపంతోను, దుఃఖంతోను ఊగిపోతూ.

"ఇంతలోనే అంతకోపం దేనికి? నీవు కోపంలో ఎలా వుంటావో చూద్దామనుకున్నాను. అంతే" అని ఆమె మొహం దించేలోపునే తన రెండు చేతుల్లోను దగ్గరకు తీసుకున్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"ఛీ. అతను అలా ప్రాధేయపడుతూంటే నేనంత కోపంతో మాట్లాడానేమిటి" అని మనస్సులో అనుకుని సిగ్గుపడింది విజయలక్ష్మి.

ఆమె మొహంపై వేడిగా తగిలింది అతని శ్వాస. వెంటనే చుట్టూ ఒక్కసారి పరికించి వెనక్కు తగ్గింది విజయలక్ష్మి.

అతను కూడ కొంచెం దూరంగా జరిగి "అవసరమైతే తల్లిదండ్రులను ధైర్యంగా ఎదుర్కొనగలవా విజయా?" అని అడిగాడు ఆమె కురులు సర్దుతూ.

"ఆ. మీరు నా చెంతవుంటె ఎంత పనయినా ధైర్యంగా చేయగలను. కాని ఆ అవసరం రాదు. మా నాన్న చాలా మంచివాడు" అంది చీరకొంగును వేలిచుట్టూ తిప్పుకుంటూ.

"ఇంకా తీరిగ్గా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారేమిటి. చీకటిపడి చాలా సేపైంది. లేవండి" అన్నాడు అప్పుడే అక్కడకు జేరిన భాస్కర్. కమలకూడ అతనితోనే వుంది.

(52-వ పేజీ చూడండి)

ఇద్దరు స్నేహితులు కలసి చదువుతున్నారు.

రాము : నా ఇంగ్లీషు పుస్తకము ఎక్కడ ఉందిరా? కనబడటములేదు.

గోపాల్ : అరేయ్! నీకు కళ్ళున్నాయట్రా!

రాము : నాకళ్లు ఉన్నవీ, లేనివీ నీకు కళ్ళు కనుకవుంటే తెలుస్తుందిరా!

నిడుమోలు వెంకటేశ్వర ప్రసాద్
(గోపన్నపాలెం)

అందరూ నెమ్మదిగ హోస్టలుకు బయలుదేరారు. వీధి రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. నల్గురూ హాస్టలుకు చేరేటప్పటికి ఏడున్నరగంట లవుతూంది.

"మీరు సెలవుల కెప్పుడు వెళ్తారండీ?" కమల నుద్దేశించి అన్నాడు సుబ్బారావు.

"శనివారం నేనూ, విజయ కలసి వెళ్తా మండీ."

"అయితే మీ అడ్రసులు నాకు వ్రాసి వ్వండి" అని తన అడ్రసొక చిన్న కాగితపు ముక్క మీద వ్రాసి, పెన్నూ, పేపరు వాళ్ళ కిచ్చాడు. వాళ్లు కూడ అడ్రసులు వ్రాసి అతని కిచ్చారు.

* * *

సెలవు లయిపోయినై. మళ్లీ హోస్టల్సు కళకళ లాడుతున్నవి. కాని సుబ్బారావు మాత్రం నిరాశానిస్పృహలతో తిరిగి వచ్చాడు. వచ్చిన దగ్గర్నుండి అతను అదోలా వుండటం గుర్తించాడు భాస్కర్. క్లాసులకు సరిగా రావటం లేదు. రూములో కూడా వుండటం

# ఉత్తరం

(37 వ పేజీ తరువాయి)

లేదు. ఎప్పుడూ టీచిలో కూడా ఆలోచిస్తూ కూర్చుంటున్నాడు. విజయలక్ష్మి నింతవరకు కలసికొనలేదు. భాస్కర్ తో కూడ సరిగా మాట్లాడటం లేదు.

భాస్కర్ చాలాసార్లు విషయం తెలుసుకుందామని ప్రయత్నించాడు. కాని ప్రతి సారి ఆ విషయాన్ని మార్చివేసి వేరొక విషయాన్ని గూర్చి చెప్పటమో, తర్వాత చెప్తానులే అని తప్పించుకోటమో జరుగుతోంది.

సెలవు లయిపోయి వారం రోజులయింది. మళ్లీ సోమవారం వచ్చేసింది. ఆ రోజు సాయంకాలం అయిదు గంటలయింది. హోస్టలులోవున్న చిన్న పార్కులో సిమెంటు బెంచీమీద కూర్చునున్నారు సుబ్బారావు, భాస్కర్. సినిమా రికార్డులు జోరున వినపడుతున్నాయి.

"ఒరేయి సుబ్బారావు, నిన్ను చాలా రోజుల్నుండి కనిపెడుతున్నాను. నువ్వేదో మనస్సులో పెట్టుకుని బాధపడుతున్నావు. అదేదో వెళ్ళగక్కయి. బాధపడాల్సిన విషయమైతే యిద్దరమూ బాధపడదాము. లేదో ఈ రోజుతో నీకూ, నాకూ సరి" అన్నాడు భాస్కర్ విసుగ్గా.

కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు సుబ్బారావు. "అది నీ సలహా కావల్సిన విషయమేరా. కాని వచ్చిన దగ్గర్నుండి నా మనస్సు సరిగ్గా లేదు. అందువలన చెప్పలేక పోయాను" అని కొద్దిసేపాగి మళ్లీ చెప్పటం మొదలుపెట్టాడు. "ఏమీ లేదురా. అందరికీ జరిగే విధంగానే నాకూ జరిగింది. ఇంటికి వెళ్ళిన వారం రోజులవరకు సెలవులు హాయిగా గడిచినాయి. మా అమ్మ చాలా సంతోషించింది. కాని ఒకరోజు మా నాన్న నన్ను పిలిచి చెప్పాడు, అసలు విషయం. ఆయనొక సంబంధం చూశాడట. పిల్ల చాలా అందంగా వుంటుందిట. ఇక్కడే చదువుతూందట. పది వేలు కట్నం ఇస్తామన్నారు. ఇంకేముంది, నే నాయన మాటను కాదనను కదా అని ఆ సంబంధాన్ని ఖాయం చేశాడు. నన్ను పెళ్లి చూపులకు వెళ్లి రమ్మన్నాడు. కాని నేను తిరస్కరించకూడదు. వెంటనే నేనుకూడ నా విషయమంతా చెప్పేశాను. విజయలక్ష్మిని తప్పించి యింకొక అమ్మాయిని పెళ్లి చేసుకోనన్నాను. ఇది విని ఆయన మండిపడ్డాడు. ఇంట్లోంచి కూడ వెళ్ళగొడతానన్నాడు. సరే, తండ్రులనాల్సిన పోర్షనంతా అప్పజెప్పేశాడు. మా అమ్మ కూడ చాలా చెప్పిచూసింది. కాని ఆయన పట్టు వదల్లేదు. ఇప్పుడు మాటతప్పితే ఆయనకు గౌరవభంగమౌతుందట. నేను కూడ చాలా ఆలోచించాను. ఇప్పుడు ఎదురు తిరిగితే ఆయన కోపంలో ఏమైనా చేస్తాడనుకుని, ప్రస్తుతాని కపాయమునుండి తప్పించుకొనుట కొరకై, వేసవికాలంలో పెళ్లి చూపులకు వెళ్తానని నచ్చచెప్పి వచ్చేశాను. ఇదీ సంగతి. ఏం చేయమంటావో చెప్పు. నాకేం పాలుపోవటం లేదు. అంతా నీ కొదిలేశాను" అని భారంగ నిట్టూర్చాడు సుబ్బారావు అతనికి మనస్సు చాలా తేలికయినట్లనిపించింది.


భాస్కరిదంతా విని కొద్దిసేపాలోచించి "నాకొక మార్గం కనిపిస్తోందిరా. అది విజయలక్ష్మిని, కమలను కనుక్కుని నీతో చెప్తానులే" అన్నాడు ఉత్సాహంగా.

"ఏమోరా, కథల్లో చాలావాటిల్లో చదివాగాని, నా విషయంలో నే యిలా అనుభవంలోకి వస్తుందనుకోలేదు" అన్నాడు సుబ్బారావు విచారంగా.

"ఫర్వాలేదు. భోజనానికి పోదాంలే" అన్నాడు భాస్కర్.

* * *

మర్నాడు లేడీస్ హాస్టలుకి వెళ్లి, వార్డెన్ను

సుఖజీవిత సేవ

భారత "సిద్ధవైద్య మహిమ" మన సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి
దీర్ఘకాలిక మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహ నివారణ మాత్ర, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

అడిగి వాళ్ళెక్కడున్నారో కనుక్కున్నాడు భాస్కర్. కమలతో సుబ్బారావు విషయమంతా చెప్తున్నప్పుడు విజయలక్ష్మి కూడ అక్కడే వుంది. కాని అతను పూర్తిచేయగానే, లేచి రూమ్‌కి వెళ్ళిపోయింది.

"ఇదీ వరస. వచ్చిన దగ్గర్నుండి యింతే. ఇంతవరకు మాతో కూడ యేమీ చెప్పలేదు. నీవు వచ్చేముందే తెల్సుకోగలాను. పాపం సుబ్బారావుగారికి జరిగిన వల్లె విజయకూడ జరిగింది. సంబంధం ఖాయమైందట. వచ్చే వేసవిలో వివాహం. ఇంతకూ సుబ్బారావుగారు యేం చేయదల్చుకున్నారు" అంది కమల.

"వాడేం చేస్తాడు. వన్ను వలలో యిరుక్కున్నాడు. నే నొకటి ఆలోచిస్తున్నాను" అన్నాడు.

"ఏమిటది?" కుతూహలంగా అడిగింది కమల.

"ఏముంది. వీళ్ళిద్దరికీ మన యిక్కడ రిజిస్టరు మారేజి చేయించి సరి. వాళ్ళ తండ్రులు లింకేం చేయగల్గుతారు. సుబ్బారావు M.Sc కూడ ఈ యేడాదితో సరి. నాకేదో కాస్త ఉద్యోగం సంపాదించుకోలేకపోడు" అన్నాడు భాస్కర్.

"అదీ నిజమే" అంది సంతోషంతో కమల.

"సరే అయితే నీవు విజయలక్ష్మికి సర్ది చెప్పు. మిగిలినదంతా నే సరిచేస్తాను."

"ఓ. కే."

"నేవస్తా సక్కాయ్" అని యూనివర్సిటీ వేపు బయల్దేరాడు భాస్కర్.

* * *

విశాఖలోని రిజిష్ట్రారాఫీసు కళకళలాడుతోంది. పగలు పదకొండు గంటలవుతుంది. ఫిబ్రవరి నెలైనాగాని ఎండా బాగా వేస్తోంది. ఆరోజు విశేషమేమిటోగాని చాలామంది పెళ్ళివారున్నారక్కడ.

వరండాలో ఒకమూల భాస్కర్, సుబ్బారావు, విజయలక్ష్మి, కమల గుమిగూడి వున్నారు. నలుగురి మొహాలు సంతోషంతో వెలిగిపోతున్నాయి.

ఆ రోజు విజయలక్ష్మిలో యేదో ప్రత్యేకత గోచరిస్తోంది. ఆకుపచ్చ క్రేప్ సిల్కు చీర, తెల్లటి క్రేప్ సిల్కు జాకెట్టు ధరించింది. అంతకుముందే తలంటుకుందేమో నల్లటి కురులు ఆమె మొహంపై ఆటలాడుతున్నాయి. మాటిమాటికి వాటిని పైకి సర్దుకుంటూ క్రీగంట సుబ్బారావువైపు చూస్తోంది.

సుబ్బారావు కూడా యేమీ తీసిపోలేదు. తన ప్రేమ పునాదికి జ్ఞాపకార్థమా అన్నట్లు అదే పుగాకు రంగు పాంటు, అదే తెల్లటి షర్టూ వేశాడు. అతను కూడా తరచుగ "ఇంకెంతసేపు అలా దూరంగా తిప్పుకు తిరుగుతావురా" అన్నట్లు చూస్తున్నాడామె వైపు.

వీరిద్దర్నీ చూసి కమల, భాస్కర్ తమలో తాము నవ్వుకుంటున్నారు. ఇంతలో సబ్ రిజిస్ట్రార్ గారి దగ్గర్నుండి కాల్ వచ్చింది. అంతా లోనికి వెళ్ళారు. అచ్చటి తతంగమంతా ఒక అర్ధ గంటలో పూర్తయింది.

అందరూ హోస్టలుకు బయల్దేరారు. వధూవరులొక టాక్సీలోను, కమల, భాస్కర్ మరొక టాక్సీలోను ఎక్కారు.

"విజయా!" మృదువుగా పిలిచాడు సుబ్బారావు దగ్గరకు జరుగుతూ.

"ఏమండి" అంది విజయలక్ష్మి తను చదువుతున్న కాగితాల్లోనుండి తలెత్తకుండానే.

"ఏమిటిది?" తనకు భాస్కర్ కమల కలసి వ్రాసి, ప్రెజెంట్ గా యిచ్చిన కథ (యిప్పటివరకు జరిగినదంతా)ను అందించింది సుబ్బారావుకు.

అది తీసుకుని, కొన్ని పుటలు తిరగవేసి పెద్దపెట్టున నవ్వాడు సుబ్బారావు.

"అబ్బ! ఎంత కిలాడీలండి మీరు. మొత్తం మీద ఆ పుత్తరం వ్రాసి నన్ను మీ వలలో వేసుకున్నారు" అని కోపాన్ని నటించింది విజయలక్ష్మి.

"అప్పుడు వలలో వేసుకున్నానో లేదో గాని, ఇప్పుడు మాత్రం వేసుకుంటాను" అన్నాడు ఆమెను గట్టిగా తన బాహువుల్లో యిరికించుకుంటూ.

విజయలక్ష్మి తన తలను అతని ఎదురొమ్ముపై ఆన్చి కళ్ళు మూసుకుంది. రెండు కన్నీటి చుక్కలు "టప్, టప్" మని అతని షర్టు మీద పడ్డాయి.

* * *

సాయంకాలం అయిదు గంటలవుతుంది.

యూనివర్సిటీ హోస్టల్స్ లో యింకా రికార్డులు వేయటం మొదలుపెట్టలేదు. అందుచేత ఆవరణంతా నిశ్శబ్దంగా వుంది.

భాస్కర్ హడావుడిగ సుబ్బారావు రూంలోనికి వచ్చాడు. అప్పుడు సుబ్బారావు కిటికీలోనుండి బయటనున్న సింహాచలం కొండవేపు చూస్తూ యేదో ఆలోచిస్తున్నాడు.

"ఒరేయి సుబ్బారావు, మీ నాన్న మెయిల్ కి వచ్చాడురా."

"వస్తే రానియ్" అన్నాడు సుబ్బారావు తల తిప్పకుండానే.

"నిజంగారా బాబూ! శాంతిభవన్ లాడ్జిలో దిగాడు. ఇప్పుడే నీకోసం కబురు వచ్చింది" అన్నాడు భాస్కర్ కంగారుగా.

"చచ్చాం పో. ఎలా వచ్చాడ్రా!" సుబ్బారావు గబాల్ను కుర్చీలోనుండి లేచాడు.

"అదంతా తర్వాత చెప్తా గాని నువ్వు త్వరగా తయారవ్ పోదాం" సుబ్బారావు త్వరగా బయల్దేరాడు. ఇద్దరూ బస్సు ఎక్కారు.

"ఒరేయి సుబ్బారావు, నీకొక విషయం చెప్పలేదురా. నిన్న ప్రొద్దున నేను, కమల కలసి, మీ నాన్నకొకటి, విజయలక్ష్మి తండ్రికొకటి, ఈ రోజు మీ పెళ్ళి జరుగుచున్నట్లు టెలిగ్రాం లిచ్చాము. వాటి రెంట్లోను, మీ నాన్న పేరు, విజయలక్ష్మి నాన్న పేరుకూడ వ్రాశాము" అన్నాడు భాస్కర్.

"చంపారు పోండి. ఇప్పుడాయన యేం హంగామా చేస్తాడో యేమో" అన్నాడు సుబ్బారావు భయపడుతూ.

ఇంతలో శాంతిభవన్ ముందాగింది బస్సు. ఇదరూ సుబ్బారావు తండ్రి వున్న రూములోనికి వెళ్ళారు. అచ్చట సుబ్బారావు తల్లిదండ్రులే కాక, విజయలక్ష్మి తల్లిదండ్రులు కూడ వున్నారు.

సుబ్బారావు లోపలికి రాగానే "ఏమిట్రా ఇది?" అని వెంకట్రామయ్యగారు టెలిగ్రాం అందించాడు సుబ్బారావుకు.

"నిజమే నాన్నా!" అని తల వంచుకున్నాడు సుబ్బారావు.

"అబద్ధమని కాదురా నేననేది. నీకు కాబోయే మామగారి పేరు నాకు సెలవుల్లోనే ఎందుకు చెప్పలేదు?" అని అక్కడ కూర్చున్నాయన వైపు చూపించి – "ఈయనే విజయలక్ష్మి తండ్రి. వీరి సంబంధమే నేను నీకు వివరపరచింది కూడా. ఈ గొడవ ముందే చెప్పివున్నట్లయితే నీకు ఈ రిజిస్టరు మేరేజి ఖర్చుండకుండేది. హాయిగా యింటివద్దే మేళతాళాలతో నీ పెళ్ళి వైభవంగా చేయించేవాడ్నికదూ. ఇదంతా నీ ఖర్మ" అన్నారు వెంకట్రామయ్యగారు ★

**జ్ఞాపకశక్తి!**

"చేసావేకాదు, సి పెళ్ళిట! వధువు ఎవరు, ఏమిటీ కథ" అన్నాడు ఆ వృద్ధుడు.

"అవునండీ తాతగారూ. నేను తొలుత ప్రేమించిన అమ్మాయినే వివాహం చేసుకోబోతున్నా. అన్నాడు ఆ యువకుడు.

"నిజంగా జ్ఞాపకశక్తిని అభినందించాలోయ్" అన్నాడు ఆ వృద్ధుడు.

సి. సుధాకర్ రావు (మహబూబ్ నగర్)